www.vaarthavedhikasurya.com

PRGI NO: TGTEL/25/A0305


# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| తెలంగాణ | మంగళవారం | 17 -02 -2026 | సంపుటి: 01 | సంచిక : 262 | పేజీలు : 08 | వెల :05/- | ఎడిటర్ : పోలోజు శ్రీనివాస చారి |
|---|---|---|---|---|---|---|---|
| Telangana | Tuesday | 17 -02-2026 | Volume: 01 | Issue: 262 | Pages: 08 | Cost :05/ | Editor: POLOJU SRINIVASA CHARY |


పదవీ విరమణ శుభాకాంక్షలు



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో ఉద్యోగులు ఏవరైనా రిటైర్డ్ అవుతున్నారా ! అయితే వారికి మీరు శుభాకాంక్షలు తెలుపాలనుకుంటున్నారా

మా వార్త వేదిక సూర్య దినపత్రిక ద్వారా తెలియజేయగలరు.

పూర్తి వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183




## గులాబీకి ముల్లుగా మారిన కవిత.

- కల్వకుంట్ల కవిత సొంతంగా పార్టీ పెట్టే దిశగా అడుగులు.
- ఇంటి పోరే పెద్ద శాపంగా మారేలా గులాబీ బాటలో ముళ్ల కంచె.

**వార్త వేదిక సూర్య, హైదరాబాద్, ఫిబ్రవరి 16:**

తెలంగాణ రాజకీయ ముఖచిత్రం ఇప్పుడు ఊహించని మలుపులు తిరుగుతోంది. భారత్ రాష్ట్ర సమితి ప్రస్తుతం పూర్వవైభవం పోరాడుతున్న తరుణంలో, ఆ పార్టీ ఇంటి పోరే పెద్ద శాపంగా మారేలా కనిపిస్తోంది. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సొంతంగా పార్టీ పెట్టే దిశగా అడుగులు వేయడం గులాబీ బాటలో ముళ్ల కంచెగా మారుతోంది. పైకి బీఆర్ఎస్ శ్రేణులు ఆత్మవిశ్వాసం ప్రకటిస్తున్నా, క్షేత్రస్థాయిలో కవిత చీల్చే ప్రతి ఓటు పార్టీ పునాదులను కదిలిస్తుందని తాజా పరిణామాలు నిరూపిస్తున్నాయి. మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సొంతంగా రాజకీయ అస్తిత్వం కోసం అడుగులు వేయడం, **మిగతా 2 లో...**

## కొలువుదీరిన కొత్త మేయర్లు




2 లో

-ఏడు కార్పొరేషన్‌ల్లో మేయర్ ఎన్నికలు పూర్తి.
- ఐదు చోట్ల కాంగ్రెస్ ఆధిక్యం.
- కరీంనగర్‌లో బీజేపీ విజయం.
- మున్సిపల్ ఎన్నికల్లో చారిత్రాత్మక విజయం.
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.
- 90-95 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా.
- పట్టణాల అభివృద్ధికి కట్టుబాటు.



## మంత్రి పదవిపై కోమటిరెడ్డి వ్యాఖ్యలు

- పదవులు శాశ్వతం కావని స్పష్టం.
- మునుగోడు అభివృద్ధే తన లక్ష్యమని వెల్లడి.

**హైదరాబాద్, ఫిబ్రవరి 16:** మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పదవులు శాశ్వతం కాదని, తన నియోజకవర్గ అభివృద్ధే తనకు ముఖ్యమని పేర్కొన్నారు. తనకు మంత్రి పదవి ఇవ్వకపోయినా పరవాలేదని, మునుగోడు అభివృద్ధికి ప్రభుత్వం సహకరిస్తే చాలని అన్నారు. ఇటీవలి కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని ఆయన చేసిన



వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి. తనకు మంత్రి పదవి ఇవ్వాలనే హామీతోనే తాను పార్టీలోకి వచ్చానని, మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని **మిగతా 2 లో...**

## నగల దుకాణం లో దోపిడీ

రూ.1 కోటి విలువైన ఆభరణాల అపహరణ



2

## తెలంగాణ జాగృతిలో చేరిక



2

- ఎస్సీ కులాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడి చింతల రాజలింగం నిర్ణయం.
- పలు కుల సంఘాల నేతల సమక్షంలో కార్యక్రమం.

## కౌన్సిలర్ రాజీనామా

- వనపర్తి మున్సిపాలిటీలో కలకలం.
- చైర్మన్ పదవి విషయంలో మోసం చేశారన్న ఆరోపణ.

2



## వరి రైతులకు బోనస్ బకాయిల విడుదల

రూ.514.36 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం.

- 2.17 లక్షల మంది రైతులకు లాభం.







2

## గచ్చిబౌలిలో డ్రగ్స్ ముఠా అరెస్ట్

- అదుపులో వ్యాపారులు, విద్యార్థి సహా ముగ్గురు.
- 15 గ్రాముల కొకైన్ స్వాధీనం.

## జనగామ చైర్మన్ ఎన్నికలో ఉద్రిక్తత



- కౌన్సిలర్ కిడ్నాప్ ఆరోపణలతో హైడ్రామా.
- కోరం పూర్తి కావడంతో ఎన్నిక కొనసాగింపు.

# కొలువుదీరిన కొత్త మేయర్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 16:** తెలంగాణలో ఏడు మున్సిపల్ కార్పొరేషన్‌లలో మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యింది. మొత్తం ఏడు కార్పొరేషన్‌లలో ఐదు చోట్ల కాంగ్రెస్ పార్టీ విజయం సాధించగా, కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పదవిని బీజేపీ కైవసం చేసుకుంది. కొత్తగూడెంలో కాంగ్రెస్, సీపీఐ సమాన స్థానాలు గెలవడంతో రెండు పార్టీలు అవగాహనకు వచ్చాయి. కరీంనగర్ మేయర్ పదవి కోసం మొదటి నుంచి ఉత్కంఠ నెలకొనగా చివరికి బీజేపీ అభ్యర్థి విజయం సాధించారు. నిజామాబాద్‌లో మజ్లిస్ పార్టీ మద్దతుతో కాంగ్రెస్ మేయర్ పదవిని దక్కించుకుంది. కొత్తగూడెంలో కాంగ్రెస్, సీపీఐ చెరో 22 స్థానాలు గెలవడంతో రొటేషన్ పద్ధతిలో అధికారాన్ని పంచుకోవాలని నిర్ణయించాయి. మొదటి రెండున్నరేళ్లు మేయర్ పదవి సీపీఐకి, డిప్యూటీ మేయర్ పదవి కాంగ్రెస్‌కు ఇవ్వాలని ఒప్పందం కుదిరింది. ఇక్కడ బీఆర్ఎస్ ఎనిమిది స్థానాలు గెలిచింది. సీపీఐకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బేషరతుగా మద్దతు ప్రకటించినప్పటికీ, సీపీఐ మాత్రం కాంగ్రెస్‌తో కలసి ముందుకు సాగింది. కార్పొరేషన్ల వారీగా ఎన్నికైన మేయర్, డిప్యూటీ మేయర్‌లు ఇలా ఉన్నారు. కరీంనగర్‌లో మేయర్‌గా కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్‌గా సునీల్ రావు ఎన్నికయ్యారు. నిజామాబాద్‌లో మేయర్‌గా ఉమారాణి, డిప్యూటీ మేయర్‌గా సల్మా తహసీన్ ఎంపికయ్యారు. రామగుండంలో మేయర్‌గా మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్‌గా పాతిపెల్లి ఎల్లయ్య ఎన్నికయ్యారు. కొత్తగూడెంలో మేయర్‌గా మూడ్ గణేశ్, డిప్యూటీ మేయర్‌గా సిరిపురపు లలిత కుమారి బాధ్యతలు చేపట్టారు. నల్గొండలో మేయర్‌గా బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ మేయర్‌గా మహమ్మద్ అష్రఫ్ అలీ అమర్ ఎన్నికయ్యారు. మహబూబ్‌నగర్‌లో మేయర్‌గా గుమల్ మమత, డిప్యూటీ మేయర్‌గా సురేందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. మంచిర్యాలలో మేయర్‌గా మధుకర్, డిప్యూటీ మేయర్‌గా రమ్య మహేశ్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలకు దారితీయనున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# గులాబీకి ముల్లుగా మారిన కవిత.

**మొదటిపేజీ తరువాయి...** గులాబీ దళానికి కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ముఖ్యంగా ఇటీవలి మున్సిపల్ ఎన్నికల ఫలితాలు, ఆ తర్వాత కవిత చేసిన వ్యాఖ్యలు బీఆర్ఎస్ పునాదులను కదిలిస్తున్నాయి.నేరుగా పార్టీ ప్రకటించకపోయినా, మున్సిపల్ ఎన్నికల్లో కవిత తన మద్దతుదారుల ద్వారా 'సింహం' గుర్తుకు మద్దతు ఇచ్చి క్షేత్రస్థాయిలో తన బలాన్ని నిరూపించుకున్నారు. కొన్ని కీలక నియోజకవర్గాల్లో ఈ గుర్తుపై పోటీ చేసిన అభ్యర్థులు సాధించిన ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపోటములను శాసించాయి. ఇది కేవలం యాదృచ్ఛికం కాదు, ఒక పక్కా వ్యూహంతో జరిగిన రాజకీయ దాడి అని విశ్లేషకులు భావిస్తున్నారు. కవిత చీల్చే ప్రతి ఓటూ నేరుగా బీఆర్ఎస్ ఖాతా నుంచే మైనస్ అవుతుండటం ఆ పార్టీ అగ్ర నాయకత్వాన్ని ఆందోళనలో పడేసింది.కవిత తన విమర్శనాస్త్రాలను కేవలం ప్రత్యర్థి పార్టీల వైపు కాకుండా సొంత సోదరుడు కేటీఆర్, బావ హరీష్ రావుల వైపు మళ్లించడం ఇక్కడ ఆసక్తి రేపుతోంది. క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను గాలికి వదిలేశారంటూ ఆమె చేస్తున్న వ్యాఖ్యలు పార్టీ కార్యకర్తల్లో తీవ్ర గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి. తండ్రి కేసీఆర్ పట్ల అపారమైన గౌరవం ప్రకటిస్తూనే, ప్రస్తుత పార్టీ నిర్వహణపై ఆమె నిప్పులు చెరుగుతున్నారు. దీనివల్ల పార్టీలో అసంతృప్తిగా ఉన్న ద్వితీయ శ్రేణి నాయకత్వం కవిత వైపు చూసే అవకాశం ఏర్పడింది. బీఆర్ఎస్‌లో తలెత్తిన శూన్యతను తన వైపు తిప్పుకోవడంలో ఆమె సఫలమవుతున్నట్లు కనిపిస్తోంది.ప్రస్తుతం కవిత తన రాజకీయ ఎజెండాలో బీసీ సామాజిక వర్గాన్ని ప్రధాన అస్త్రంగా ఎంచుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ బీసీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, వారికిచ్చిన హామీలను తుంగలో తొక్కిందని ఆమె చేస్తున్న ఆరోపణలు పార్టీ సంప్రదాయ ఓటు బ్యాంకుపై గట్టి దెబ్బ కొట్టేలా ఉన్నాయి. వచ్చే మూడు నెలల్లో కొత్త పార్టీ పేరు, జెండాను ప్రకటిస్తానని స్పష్టం చేయడం, అంతర్జాతీయ స్థాయి రాజకీయ వ్యూహకర్తల సహకారం తీసుకుంటున్నారనే వార్తలు బీఆర్ఎస్‌కు ముందరి కాళ్ళ బంధంగా మారాయి.మున్సిపల్ ఫలితాల అనంతరం కవిత చేసిన వ్యాఖ్యలు బీఆర్ఎస్ శ్రేణులకు ఆగ్రహం తెప్పిస్తున్నాయి. “ఇది కేవలం టీజర్ మాత్రమే.. అసలు సినిమా ముందుంది” అంటూ ఆమె ఇచ్చిన వార్నింగ్, రాబోయే రోజుల్లో పోరు మరింత ముదురుతుందని సంకేతాలిచ్చింది. తెలంగాణ జాగృతి నెట్‌వర్క్‌ను ఇప్పుడు పూర్తిస్థాయి రాజకీయ శక్తిగా మార్చడం ద్వారా, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ బీఆర్ఎస్ ఓట్లను చీల్చేందుకు ఆమె సిద్ధమవుతున్నారు.తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్, బీజేపీ బలంగా ఉన్నాయి. ఇలాంటి త్రిముఖ లేదా చతుర్ముఖ పోటీ నెలకొన్న తరుణంలో, కవిత నేతృత్వంలోని కొత్త శక్తి 4 నుంచి 5 శాతం ఓట్లు చీల్చినా, అది బీఆర్ఎస్ అభ్యర్థుల పాలిట మరణశాసనమే అవుతుంది. ఒకే సిద్ధాంతం, ఒకే రకమైన ఓటు బ్యాంకు ఉన్నప్పుడు.. చీలిక అనేది ఎప్పుడూ మాతృ పార్టీకే నష్టం చేకూరుస్తుంది.రాజకీయాల్లో సానుభూతి అనేది ఒక శక్తివంతమైన ఆయుధం. కవిత తనపై వస్తున్న విమర్శలను ఎదుర్కుంటూనే, తనకంటూ ఒక స్వతంత్రఅస్తిత్వాన్ని సృష్టించుకుంటున్నారు. ఈ రాజకీయ యుద్ధంలో కవిత అధికారంలోకి వస్తారా లేదా అన్నది పక్కన పెడితే, బీఆర్ఎస్ ఓటమికి మాత్రం ఆమె ప్రధాన కారకురాలిగా మారే అవకాశాలు మెండుగా ఉన్నాయి. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు, కవిత వేస్తున్న అడుగులను గమనిస్తుంటే, రానున్న రోజుల్లో తెలంగాణలో చతుర్ముఖ పోరు తప్పదనిపిస్తోంది. ఒకవైపు అధికార కాంగ్రెస్ బలాన్ని పెంచుకుంటుంటే, మరోవైపు బీజేపీ తన ఉనికిని చాటుకుంటోంది. ఈ పరిస్థితుల్లో కవిత రూపంలో ఎదురవుతున్న ఈ సొంత ముప్పును బీఆర్ఎస్ ఎలా ఎదుర్కొంటుందనేది ఆసక్తికరంగా మారింది. ఆమె చేసే విమర్శలు ఆమెకు సానుభూతిని కూడగట్టడమే కాకుండా, తనకంటూ ఒక స్వతంత్ర రాజకీయ అస్తిత్వాన్ని సృష్టిస్తున్నాయి. ఈ రాజకీయ యుద్ధంలో కవిత గెలుస్తారో లేదో కానీ, బీఆర్ఎస్ ఓటమికి మాత్రం ఆమె ప్రధాన కారకురాలిగా మారే అవకాశాలు మెండుగా ఉన్నాయిసొంత గూటి నుంచే మొదలైన ఈ 'సింహ' గర్జనను గులాబీ దళం ఎలా తట్టుకుంటుందో వేచి చూడాలి.

# తెలంగాణ జాగృతిలో చేరిక

**హైదరాబాద్, ఫిబ్రవరి 16:** ఎస్సీ కులాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చింతల రాజలింగం తెలంగాణ జాగృతిలో చేరారు. ఈ కార్యక్రమం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో జరిగింది. చింతల రాజలింగం గారితో పాటు జీహెచ్ఎంసీ పరిధిలోని పలు కుల సంఘాలకు చెందిన నాయకులు కూడా తెలంగాణ జాగృతిలో సభ్యత్వం స్వీకరించారు. సమాజ హక్కులు, సామాజిక న్యాయం కోసం కలిసి పనిచేయాలని వారు తెలిపారు. తెలంగాణ జాగృతి వేదికగా బలహీన వర్గాల సాధికారత కోసం ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని నేతలు అభిప్రాయపడ్డారు. సమాజ అభివృద్ధి లక్ష్యంగా కార్యాచరణ కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చేరిక కార్యక్రమం సాదరంగా నిర్వహించబడింది. నాయకులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుని ఐక్యతతో ముందుకు సాగాలని సంకల్పించారు.

# కౌన్సిలర్ రాజీనామా

**వనపర్తి, ఫిబ్రవరి 16:** వనపర్తి మున్సిపాలిటీలో రాజకీయ కలకలం చోటుచేసుకుంది. కాంగ్రెస్ పార్టీకి కౌన్సిలర్ చీర్ల రజిని చందర్ రాజీనామా చేశారు. చైర్మన్ పదవి ఇస్తామని చెప్పి మోసం చేశారని ఆమె ఆరోపించారు. టికెట్ ఇచ్చిన సమయంలోనే చైర్మన్ అవకాశం ఇస్తేనే పోటీ చేస్తామని స్పష్టం చేశామని, కానీ ఎన్నికల తర్వాత ఆ హామీ నిలబెట్టుకోలేదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి తనను అమ్ముకున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మూడు తరాలుగా తమ కుటుంబం కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి పనిచేసిందని, తమ నమ్మకాన్ని పార్టీ వమ్ము చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే పార్టీ సభ్యత్వంతో పాటు పదవికి కూడా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. వనపర్తి మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిచిన రజిని చందర్ రాజీనామా చేయడంతో స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. కాంగ్రెస్ నాయకత్వం ఈ పరిణామంపై ఎలా స్పందిస్తుందో చూడాల్సి ఉంది.

# వరి రైతులకు బోనస్ బకాయిల విడుదల

**హైదరాబాద్, ఫిబ్రవరి 16:** వరి రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. పెండింగ్‌లో ఉన్న వరి బోనస్ బకాయిలుగా రూ.514.36 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో సుమారు 2.17 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. వరి సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ ఇస్తామని ప్రభుత్వం ముందుగానే ప్రకటించింది. 2025-26 ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన రైతులకు ఈ బోనస్ వర్తించనుంది. కనీస మద్దతు ధరకు అదనంగా ఈ రూ.500 చెల్లింపులు జరుగుతున్నాయి. వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చడం, రైతులను ప్రోత్సహించడం ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు. బకాయిల విడుదలతో రైతులకు ఆర్థిక ఉపశమనం లభిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

# మంత్రి పదవిపై కోమటిరెడ్డి వ్యాఖ్యలు

**మొదటిపేజీ తరువాయి...** గతంలో వెల్లడించారు. లేకపోతే ముఖ్యమంత్రి పదవి కోసం ప్రయత్నిస్తానని కూడా వ్యాఖ్యానించారు. మళ్లీ అడగబోనని, కానీ తనకూ ఒకరోజు వస్తుందని, ఆ రోజు పదవి లాక్కుంటానని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఒక్క ముఖ్యమంత్రి మాత్రమే కష్టపడలేదని, పార్టీలోని ప్రతి నాయకుడు శ్రమించారని ఆయన అభిప్రాయపడ్డారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో తాజాగా చేసిన ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చకు దారితీశాయి.

# జనగామ చైర్మన్ ఎన్నికలో ఉద్రిక్తత



**జనగామ, ఫిబ్రవరి 16:** జనగామ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వేళ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. 28వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ హఫీజ్ ఫాతిమాను మున్సిపల్ కార్యాలయం వద్ద పోలీసులు అడ్డుకోవడంతో హైడ్రామా చోటుచేసుకుంది. ఆమె కిడ్నాప్ అయ్యిందని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారని పోలీసులు తెలిపారు. ఫాతిమాను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లేందుకు పోలీసులు యత్నించగా జనగామ ఎమ్మెల్యే పల్లా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా డీసీపీతో వాగ్వాదం జరిగింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. తనను ఎవరూ కిడ్నాప్ చేయలేదని హఫీజ్ ఫాతిమా స్పష్టం చేశారు. తాను బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గెలిచానని, అదే పార్టీకే మద్దతు ఇస్తానని తెలిపారు. అనంతరం ఆమె మున్సిపల్ కార్యాలయంలోకి వెళ్లారు. ఇదిలా ఉండగా, ఎన్నికను నిలిపివేయాలంటూ కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వాగ్వాదానికి దిగారు. అయితే కోరం సభ్యులంతా హాజరైనందున ఎన్నిక వాయిదా వేయలేమని అధికారులు స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ కొనసాగుతుందని ప్రొసీడింగ్ అధికారులు తెలిపారు.

# నగల దుకాణంలో దోపిడీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 16:** హైదరాబాద్‌లోని పంజాగుట్ట ప్రాంతంలో ఉన్న ప్రముఖ నగల దుకాణంలో భారీ దోపిడీ వెలుగులోకి వచ్చింది. దుకాణంలో పని చేసే ఉద్యోగి సుమారు రూ.1 కోటి విలువ చేసే ఆభరణాలను దొంగిలించినట్లు పోలీసులు వెల్లడించారు. పంజాగుట్టలోని జోయ్ అలుక్కాస్ నగల దుకాణంలో పనిచేస్తున్న అజిత్ అనే ఉద్యోగి ఈ దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించారు. ఎవరికీ అనుమానం రాకుండా రోజూ కొద్దికొద్దిగా ఆభరణాలను దొంగిలించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. విలువైన నగలు కనిపించకపోవడంతో యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్టు చేశారు. దొంగిలించిన ఆభరణాల వివరాలను సేకరిస్తున్నారు. ఈ ఘటనలో నిందితుడికి మరెవరైనా సహకరించారా? లేక అతడే స్వయంగా ఈ చర్యకు పాల్పడ్డాడా? అనే అంశంపై పోలీసులు లోతుగా విచారణ కొనసాగిస్తున్నారు.

# గచ్చిబౌలిలో డ్రగ్స్ ముఠా అరెస్ట్

**హైదరాబాద్, ఫిబ్రవరి 16:** గచ్చిబౌలిలో డ్రగ్స్ విక్రయిస్తున్న ముఠాను ఈగల్ బృందం అదుపులోకి తీసుకుంది. ఈ కేసులో ఇద్దరు వ్యాపారులు, ఒక విద్యార్థి సహా ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి 15 గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. మురళీకృష్ణంరాజుతో పాటు వ్యాపారవేత్తలు చిరంజీవి వర్మ, హేమంతరాజును అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. నైజీరియా దేశస్థుల నుంచి తక్కువ ధరకు డ్రగ్స్ కొనుగోలు చేసి నగరంలో విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. ఈ ముఠా నగరంలోని సుమారు 15 మంది ప్రముఖులకు డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు సమాచారం. డ్రగ్స్‌ను చాక్లెట్ గిఫ్ట్ ప్యాకుల్లా తయారు చేసి ర్యాపిడో సేవల ద్వారా డెలివరీ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. కేసుపై మరింత దర్యాప్తు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.



# రంగారెడ్డి

## మైలార్ దేవ్ పల్లిలో వ్యర్థాల దహనం కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలు

### దుర్గా నగర్‌లక్ష్మీగూడా మార్గంలో ప్లాస్టిక్ దహనం చర్యలు కోరుతున్న కాలనీవాసులు



మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 16 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్‌లో దుర్గా నగర్ నుండి లక్ష్మీగూడా వెళ్లే రహదారి పక్కన తరచూ చెత్తను కాల్చడం వల్ల తీవ్ర వాయు కాలుష్యం ఏర్పడుతోంది. ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థాలను దహనం చేయడంతో విషపూరితమైన పొగ వ్యాపించి కాలనీవాసులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం, సాయంత్రం సమయాల్లో పొగ దట్టంగా వ్యాపించడం వల్ల వృద్ధులు,చిన్నపిల్లలు, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారు బయటకు రావడానికి కూడా భయప దుతున్నారని స్థానికులుచెబుతున్నారు. కాలుష్యం కారణంగా దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పెరుగు తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై వెంటనే స్పందించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ అధికారులను కాలనీవాసులు కోరుతున్నారు. చెత్తను కాల్చే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆ ప్రాంతంలో పర్యవేక్షణ పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించడమే తమ లక్ష్యం

### మాజీ కార్పొరేటర్:- డాక్టర్ హేమ సామల

సికింద్రాబాద్, ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య)

ప్రజల సమస్యలను పరిష్కరించడమే నా లక్ష్యమని సీతాఫల్మండి డివిజన్ మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల అన్నారు. సోమవారం శ్రీనివాస్ నగర్ లోని పర్యటించి స్థానికులు కోతుల బెడద మరియు వీధి కుక్కల బెడద ఉందని ఆమె దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు అలాగే బారి చెట్టు పడిపోయేలా ఉందని వారి దృష్టికి తీసుకొచ్చారు చెట్టుకొమ్మలు తొలగిస్తామని తెలిపారు స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బాబూరావు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు



## తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు

### మాజీ కార్పొరేటర్ - డాక్టర్ హేమ సామల

సికింద్రాబాద్, ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య)



స్వరాష్ట్రాన్ని సాధించిన కారణజన్ముడు సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని 10 ఏండ్ల లోనే దేశానికి ఆదర్శంగా నిలిపిన దార్శనికుడు భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు సీతాఫల్మండి డివిజన్ మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల జన్మదిన శుభాకాంక్షలు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మరి ఇంకా ఎన్నో ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆ యొక్క భగవంతుని ఆశీస్సులు మీకు ఎల్లపుడూ ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా రానున్న 2028 ఎన్నికల్లో కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు

## కాటేదాన్ సాయి కాలనీలో డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన

- రూ. 15.34 లక్షలతో కొత్త డ్రైనేజీ వ్యవస్థకు శ్రీకారం
- నాణ్యతా ప్రమాణాలతో పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం



మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 16 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని కాటేదాన్ సెక్షన్, టి.ఎన్.జి.ఓ.స్ సాయి కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా రూ. 15.34 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న కొత్త డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు సోమవారం ఎమ్మెల్యే ు. ూఞఖఝుంఞ్ర +శీబు శంకుస్థాపన చేశారు. హైదరాబాద్ మెట్రోపోలీటన్ వాటర్ సప్లై అండ్ సేవరేజ్ బోర్డు ఆధ్వర్యంలో సాయి కాలనీలోని బాప్టిస్ట్ చర్చి సమీపంలో (ఇల్లు నెం. 8-7-13/1007 నుండి 8-7-13/851/1 వరకు) 250 ఎంఎం వ్యాసార్థం గల ఎస్‌డబ్ల్యూజీ పైప్‌లైన్ నిర్మాణం, జాయింటింగ్ పనులను ఈ నిధులతో పూర్తి చేయనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజ కవర్గంలోని ప్రతి కాలనీలో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీ పడే ప్రసక్తే లేదని, నాణ్యతా ప్రమాణాలతో పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు, జలమండలి అధికారులు జిఎం లక్ష్మి, డిజిఎం రేణుక మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మాజీ వార్డు మెంబర్ సోమ శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో వినతి

### బాబుల్ రెడ్డి నగర్ డ్రైనేజీ సమస్యపై ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ తక్షణ స్పందన

మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 16 ( వార్త వేదిక సూర్య ):



అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ 6-5-131 నుండి మార్కండేయ నగర్ హనుమాన్ దేవాలయం వరకు కొనసాగుతున్న డ్రైనేజీ సమస్యపై స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, వారి తరపున మాజీ వార్డు మెంబర్ సోమ శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. వినతి అందుకున్న వెంటనే ఎమ్మెల్యే స్పందించి హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ & ఎస్ బి అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించి కాలనీవాసులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం తమ బాధ్యత అని, డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, వెంటనే స్పందిస్తానని హామీ ఇచ్చారు. స్థానిక నాయకులు, ప్రజలు కలిసి అభివృద్ధికి తోడ్పడటం అభినందనీయమన్నారు. మాజీ వార్డు మెంబర్ సోమ శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ, కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. పనులు వేగంగా పూర్తి అయ్యేలా స్థానికులంతా సహకరిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాళీ దాస్, కిషోర్, జంగీర్, శికేందర్, బక్క రెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొని ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అంతర్జాతీయ కిక్ బాక్సింగ్‌లో కాటేదాన్ చిన్నారుల జోరు

- ఇండియా ఓపెన్ పోటీల్లో పతకాల పంట పండించిన దేవ్ అకాడమీ క్రీడాకారులు
- కోచ్ నర్సింగ్ రావు శిక్షణలో మెరిసిన హారిక, భువిక, హర్ష, భవ్యశ్రీ

మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 16 ( వార్త వేదిక సూర్య ) :



రంగారెడ్డి జిల్లాకు చెందిన కిక్ బాక్సింగ్ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటారు. ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో ఫిబ్రవరి 4 నుంచి 8 వరకు జరిగిన 'ఇండియా ఓపెన్ ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్' లో కాటేదాన్‌లోని దేవ్ కిక్ బాక్సింగ్ అకాడమీ క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి పలు పతకాలు కైవసం చేసుకున్నారు. చిన్నారుల విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచిన పూజారి హారిక (-42 కేజీల కేటగిరీ) ఒక స్వర్ణ పతకంతో పాటు రెండు కాంస్య పతకాలను సాధించి అగ్రస్థానంలో నిలిచింది. కోర్ర భువిక (-21 కేజీలు) రజత, కాంస్య పతకాలు సాధించగా, గౌలీకర్ హర్ష (-28 కేజీలు) రెండు కాంస్య పతకాలు, గుర్రం భవ్యశ్రీ (-30 కేజీలు) ఒక కాంస్య పతకాన్ని సాధించి జిల్లా ప్రతిష్టను పెంచారు. గత రెండు సంవత్సరాలుగా కోచ్ ఎం. నర్సింగ్ రావు వద్ద వీరు కఠిన శిక్షణ పొందుతున్నారు. విజేతలను అభినందించిన ప్రకాష్ గౌడ్, క్రీడాకారులు భవిష్యత్తులో రాష్ట్రానికి, దేశానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎం. మహిపాల్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు అంతర్జాతీయ వేదికలపై పతకాలు సాధించడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ శ్రీనివాస్ గుప్తా, కిషోర్, సోమ సందీప్‌తో పాటు క్రీడాకారుల తల్లిదండ్రులు పాండురంగం, నరసింహ రాజు, శ్రీను, రాజేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ అథ్లెటిక్స్ పోటీల్లో రామమోహనరావుకు స్వర్ణ పతకం

మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 16 ( వార్త వేదిక సూర్య ) :



మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు రామమోహనరావు జాతీయ స్థాయిలో మరోసారి మెరిశారు. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో ఫిబ్రవరి 12 నుండి 15 వరకు నిర్వహించిన ఇండియా మాస్టర్స్ అథ్లెటిక్స్ 45వ నేషనల్ మీట్' లో ఆయన అద్భుత ప్రదర్శన కనబరిచారు. రాష్ట్ర, అంతర్రాష్ట్ర స్థాయిల్లో ఇప్పటికే ఎన్నో పతకాలు సాధించిన రామమోహనరావు, ఈ జాతీయ పోటీల్లో తన పట్టును నిరూపించుకున్నారు. ఈ పోటీలో ఆయన అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని (గోల్డ్ మెడల్) కైవసం చేసుకున్నారు. 5 కిలోమీటర్ల నడక: ఈ విభాగంలో గట్టి పోటీని ఎదుర్కొని రజత పతకాన్ని (సిల్వర్ మెడల్) సాధించారు. వృద్ధా ప్యంలోనూ క్రీడల పట్ల ఆయనకున్న అంకితభావం పట్ల స్థానికులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ స్థాయిలో పతకాలు సాధించి మణికొండ ప్రాంతానికి పేరు తెచ్చిన రామమో హనరావును పలువురు ప్రముఖులు ఘనంగా అభినందించారు.

## పుప్పాలగూడ బాలాజీ నగర్ పార్కు అభివృద్ధి పనులు ప్రారంభం

మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 16 ( వార్త వేదిక సూర్య ) :

నెక్నంపూర్ డివిజన్ పరిధిలోని పుప్పాలగూడ బాలాజీ నగర్ పార్కును అసంపూర్తిగా వదిలివేయడంతో పిల్లలు ఆటలాడే సమయంలో గాయాల పాలవుతున్నారని, పార్కు చెత్తాచెదారంతో నిండిపోయిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ఫిర్యాదు మేరకు భారత రాష్ట్ర సమితి నాయకులు స్థల పరిశీలన చేసి సంబంధిత అధికా రులను కలిసి విషయాన్ని వివరించారు. అలాగే వ్రాతపూర్వక ఫిర్యాదును కూడా అందజేశారు. ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తూ అధికారులు వెంటనే స్పందించి, ప్రమాదకరంగా ఉన్న పరికరాలను సరిచేయడం ప్రారంభించారు. ఆట స్థలాన్ని చదును చేసేందుకు ఇసుక తెప్పించి మౌలిక సదుపాయాల పనులను ప్రారంభించారు. ఈ చర్యలకు సంబంధిత అధికారులకు కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, రాజ్ కుమార్, అందె లక్ష్మణ్ రావు, భానుచందర్, బొడ్డు శ్రీధర్, అష్ఫాక్ అలీ తదితరులు ధన్యవాదాలు తెలిపారు.



# సామాజిక సేవ.కార్యక్రమాల నుండి కౌన్సిలర్ గా

- వైస్ చైర్మన్ గా పల్లెర్ల వెంకన్న.
- మన మోత్కూర్ వాట్సప్ గ్రూప్ లో సేవా కార్యక్రమాలతో ప్రారంభం.
- చిన్న వయస్సులోనే మున్సిపల్ వైస్ చైర్మన్ పదవి.

**మోత్కూరు: , ఫిబ్రవరి 16 (వార్త వేదిక సూర్య**



మోత్కూరు మున్సిపల్ పరిధిలోని సామాజిక సేవలో నిమగ్నమై. ఎన్నో కార్యక్రమాలు చేస్తూ..ప్రతి నిత్యం పేద ప్రజల సంక్షేమం, దేవతా విగ్రహాలు, అన్నదానం, ఆపదలో ఆర్థిక సహాయం చేస్తూ మన మోత్కూర్ వాట్సప్ గ్రూప్ లో సైతం కీలక పాత్ర పోషించిన పల్లెర్ల వెంకన్న ప్రత్యక్ష రాజకీయాల్లో కీలక పాత్ర పోషించకున్నా.. ప్రజా సేవలో ఉన్నప్పటికీ.. ఆ ప్రజల ఆశీర్వాదంతో 1 వ వార్డు కౌన్సిలర్ గా ఎన్నికయ్యారు. 35 ఏళ్ల చిన్న వయసులోనే మున్సిపల్ వైస్ చైర్మన్ పదవిని సైతం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అప్పగించనుండడంతో.. పల్లెర్ల వెంకన్నకు మోత్కూర్ మున్సిపాలిటీలో అనూహ్యంగా అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.నిరుపేద ఆర్యవైశ్య కుటుంబంలో జన్మించి.. అన్ని రకాల కష్టాలను చూసిన వెంకన్న.. ప్రజల కష్టాలను తీర్చి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నారు. స్వతహాగా మృదుస్వభావిగా కొనసాగుతున్న వెంకన్న.. మున్సిపల్ వైస్ చైర్మన్ గా తన పదవీ బాధ్యతలు మోత్కూరు ప్రజలకు నీతి, నిజాయితీగా అందించాలని, పాలనలో పారదర్శకత ప్రదర్శించాలని, మోత్కూరు మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని మున్సిపల్ ప్రజలు, రాజకీయ మేధావులు, శ్రేయోభిలాషులు, విద్యార్థి, యువత ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

# తెలంగాణ మాజీ సిఎం కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు

## మాజీ కార్పొరేటర్ - కంది శైలజ శ్రీకాంత్

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య)**

తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు బౌద్ధనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పోరాటాల గడ్డ పై ఉద్భవించిన వీర పుత్రుడు స్వరాష్ట్రం కోసం అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమ వీరుడు బంగారు తెలంగాణ కోసం పాటుపడుతున్న అవిశ్రాంత శ్రామికుడు, చెరగని చిరునవ్వు, చెదరని ఆత్మవిశ్వాసం, బెదరని మొండి ధైర్యం, ఆదరని గుండె బలం సమర్థ నాయకత్వానికి చిరునామా, తెలంగాణ ప్రజానికానికి అసలైన ధీమా మాజీ సిఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. అదేవిధంగా మరి ఇంకా ఎన్నో ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆ యొక్క భగవంతుని ఆశీస్సులు మీకు ఎల్లపుడూ ఉండాలని ఆకాంక్షించారు. రానున్న 2028 ఎన్నికల్లో కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.



# మోత్కూరు మున్సిపల్ నూతన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం.

**మోత్కూరు: ఫిబ్రవరి 16 ( వార్త వేదిక సూర్య)**

మోత్కూరు మున్సిపల్ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం కోసం పాత గ్రామ పంచాయతీ భవనంలో ఎన్నికల అధికారులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.. మండల ప్రత్యేక అధికారి గుర్రం సురేష్ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారంతో పాటు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోసం మున్సిపల్ ఎన్నికల ప్రత్యేక అధికారిగా నియమించారు. సమావేశం హాల్ లో కాంగ్రెస్ కౌన్సిలర్లకు కుడి వైపున, బీఆర్ఎస్, స్వతంత్ర కౌన్సిలర్ కు ఎడమ వైపున తెలుగు అక్షరమాల ప్రకారం సీటింగ్ ఏర్పాటు చేశారు. స్పెషల్ ఆఫీసర్ సురేష్ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఉదయం 11 గంటలకు మొదట కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. తెలుగు అక్షర మాల ప్రకారం కౌన్సిలర్లతో 11వ వార్డు కారుపోతుల వెంకన్న, 2వ వార్డు కురిమిళ్ళ ప్రమీల, 4వ వార్డు కొండ శోభ, 6వ వార్డు గడ్డం స్వప్న, 7వ వార్డు గనగాని శైలజ, 10వ వార్డు నల్ల మధు, 8వ వార్డు పన్నాల శ్రీవిద్య, 1వ వార్డు పల్లెర్ల వెంకన్న, 9వ వార్డు బీసు శ్రీకాంత్, 12వ వార్డు మెంట రమణ, 5వ వార్డు మొగుళ్ల అనురాధ, 3వ వార్డు కౌన్సిలర్ సుల్తాన్ స్వామితో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి



సురేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నియమావళిని నూతనంగా ఎన్నికైన కౌన్సిలందరూ పాటించాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్, మేనేజర్ ప్రభాకర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకవస్తా.

- టీజేయు జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ బాబా

**మోత్కూరు: ఫిబ్రవరి 16 (వార్త వేదిక సూర్య ):**

అక్రిడేషన్ పొందిన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించేలా. హెల్త్ కార్డులు అందేలా. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ షానూర్ బాబా తెలిపారు.సోమవారం నాడు మోత్కూరు పట్టణంలోని ఆర్యవైశ్య సంఘంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మండల సమావేశం



జరిగింది. ఈ సమావేశానికి షానూర్ బాబా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాల ఫీజుల విషయంలో ప్రత్యేక రాయితీలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం యూనియన్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం టీజేయు మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు మండల అధ్యక్షులుగా చింతల నర్సయ్య, ను, ప్రధాన కార్యదర్శిగా పబ్బు ప్రవీణ్‌ను, ఉపాధ్యక్షులు గా శ్రీరంగం నర్సయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగాఎన్నికైన కమిటీ సభ్యులు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని, మండలంలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్, గుండాల మండల అధ్యక్షులు సూరారం నరేష్, ఆత్మకూరు (ఎం) మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు, కార్యవర్గ సభ్యులు నాయిని ఉపేందర్, బంగారు రోజు సోమన్న, ముక్కెర్ల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మెన్ గా గడ్డం స్వప్న సోమనర్సయ్య వైస్ చైర్మెన్ గా పల్లేర్ల వెంకన్న గుప్తా ఏక గ్రీవంగా ఎన్నిక.

**మోత్కూరు: ఫిబ్రవరి 16 (వార్తా వేదిక సూర్య ):**



మోత్కూరు మున్సిపల్ ఛైర్మెన్ గా 6వ, వార్డు కౌన్సిలర్ గడ్డం స్వప్న సోమనర్సయ్య లను 8వ వార్డు కౌన్సిలర్ పన్నాల శ్రీవిద్య ప్రతిపాదించగా, 7వ, వార్డు కౌన్సిలర్. గనగాని శైలజ బలపరిచారు. దీంతో ఛైర్మెన్ గా గడ్డం స్వప్న బిబి సోమ నర్సయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్ గా 1వ, వార్డు కౌన్సిలర్ పల్లెర్ల వెంకన్న గుప్తా ను 11వార్డు కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న ప్రతిపాదించగా 9వ, వార్డు కౌన్సిలర్ బీసు శ్రీకాంత్ గౌడ్ బలపరిచారు. దీంతో చైర్మన్, వైస్ చైర్మన్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని మండల ప్రత్యేక అధికారి గుర్రం సురేష్ తెలిపారు.

# 3,4 వార్డు కౌన్సిలర్లకు ఆత్మీయ సన్మానం.

**మోత్కూరు: ఫిబ్రవరి 16 ( వార్తా వేదిక సూర్య )**

మోత్కూరు మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామానికి చెందిన సుల్తాన్ స్వామి, కొండ శోభ, సోంమల్లు 3,4 వార్డు కౌన్సిలర్లు గా ఇటీవల గెలుపొంది సోమవారం బాధ్యతలు స్వీకరించారు బాధ్యతలు స్వీకరించిన స్వామి, శోభ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి, మెమెంటో లను అందించినట్లు 108 యూనియన్ రాష్ట్ర నాయకులు తొంట భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శోభ, స్వామి లు ఇలాంటి పదవులు మరెన్నో చేపట్టాలని , ఆకాంక్షించారు.



# మోత్కూరును సుందరీకరణ చేయడమే తన ముందున్న లక్ష్యం. ఎమ్మెల్యే సామేల్

**మోత్కూరు; ఫిబ్రవరి 16 ( వార్తా వేదిక సూర్య )**

మోత్కూరు మున్సిపాలిటీని సుందరీ కరణ చేయడమే తన ముందున్న లక్ష్యమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. సోమవారం నాడు స్థానిక పాత గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన మోత్కూరు మున్సిపల్ కౌన్సిలర్ల పదవి ప్రమాణం స్వీకరణ అనంతరం ఆయన మాట్లాడుతూ మోత్కూరు మెయిన్ రోడ్లు తాను ఎమ్మెల్యే కాక ముందుకు అధ్వానంగా ఉండేదని.... తాను ఎమ్మెల్యే అయినా తర్వాత అంబేద్కర్ చౌరస్తా నుంచి కొత్త బస్టాండ్ వరకు సి.సి. బి.టీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. మోత్కూరు పెద్ద చెరువులో నీరు కలుషితమవుతుందని, ఆ నీరు కలుషితం కాకుండా పెద్ద చెరువును మంచినీటిగా తయారు చేసేందుకు ముఖ్యమంత్రితో చర్చించి అధిక నిధులు తెస్తానని , తద్వారా చెరువును అభివృద్ధి చేస్తానన్నారు. అదేవిధంగా బృందావన కాల్వలో మురుగు నీరు చేరి, ఆకాల్వ పక్కన నివసించే ప్రజలు ఈగలు దోమలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలకు ఇబ్బందులు కాకుండా ఆ కాల్వకు కూడా అధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పరుస్తానని తెలిపారు.




# మున్సిపల్ చైర్మన్ దంపతులను సన్మానం.

**మోత్కూరు:** మోత్కూరు మున్సిపల్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన గడ్డం స్వప్న సోమనర్సయ్య దంపతులను సోమవారం నాడు మున్సిపల్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ , దళిత సంఘాల నాయకులు వార్డు ప్రజలు పెద్దఎత్తున పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# నిరుపేద కుటుంబానికి కోక బి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక చేయుత.

**మోత్కూరు : ఫిబ్రవరి 16 ( వార్త వేదిక సూర్య):**



మోత్కూరు మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో గుండు మారెమ్మ సోమవారం ఆకాల మృతి చెందారు. ఆమె ఆకాల మృతి పట్ల కోక బిఆర్ ఫౌండేషన్ కోక బిక్షం సంతాపం వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన మారెమ్మ కుటుంబానికి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పసునూరి యాదయ్య, ఆకుల అంజయ్య, పంగ వెంకన్న, ఆకుల రాములు, ఎరుకల లక్ష్మయ్య, ఆకుల లింగస్వామి, పంజరం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గర్భకోశ.వ్యాధుల చికిత్స.శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

## ఏ.డి. మోతిలాల్.

**మోత్కూరు: ఫిబ్రవరి 16 (వార్తా వేదిక సూర్య ):**



ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మోత్కూరు ఏడి డాక్టర్ మోతిలాల్ మాట్లాడుతూ పశువులు ఎదగడానికి కూడ నిలువని పశువులు ఉన్న ఏ కారణం పశువు కట్టకపోయినట్లయితే ఉచిత శిబిరాలల్లో ఇచ్చే టీకాలు, మందులు రైతులు వినియోగించుకోవాలని చేసుకోవాలని కోరారు. డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దూడలకు నటన మందులు పశుగ్రాసాల గేదేలా యొక్క ఎదిగే లక్షణాలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లోతుకుంట రేణుక, అనిల్ జి బి ఓ నాగరాజు, గోపాల మిత్ర సూపర్వైజర్ శ్రీను, బి సాయి, గౌసియా అనిల్, గోపాల మిత్రులు పి సత్యనారాయణ, ఎం సతీష్, బి మల్లేష్ డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# మోత్కూరు మున్సిపాలిటీని జిల్లాలో ఆదర్శంగా తీర్చిదిద్దుతా.

## ఎమ్మెల్యే,ఎంపీ ల ఆశీర్వాదం తో మున్సిపల్ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం.

**మోత్కూరు: ఫిబ్రవరి 16 (వార్తా వేదిక సూర్య):**

మోత్కూరు మున్సిపాలిటీని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ల ఆశీర్వాదంతో జిల్లాలోనే ఆదర్శంగా.తీర్చిదిద్దడమే లక్ష్యమని నూతన మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్న, సోమనర్సయ్య అన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం చైర్మన్ ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ తన చైర్మన్ నియమాకానికి సహకరించిన 6 వార్డు ఓటర్లు, నాయకులు,పట్టణ ప్రజలకు తాను ఎల్లవేళలా రుణపడి ఉంటానని..ఎమ్మెల్యే, ఎంపీ ల సహకారంతో మోత్కూరుని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామని భరోసా ఇచ్చారు. నిరుపేద,ఓ సామాన్య కుటుంబం నుండి వచ్చిన తాను నిరంతరం ప్రజల శ్రేయస్సు లక్ష్యంగా పని చేస్తామని అన్నారు.మోత్కూరు అభివృద్ధిలో రాజకీయాలకు అతీతంగా తమకు సహకరించాలని కోరారు. నూతన పాలకవర్గం సహకారంతో మున్సిపాలిటీ ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు. తమ పై



నమ్మకం తో చైర్మన్ పదవిని అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, రాష్ట్ర, జిల్లా, మండల,మున్సిపల్ నాయకులకు స్వప్న, సోమనర్సయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# చెట్టుకు ఢీకొని నేదునూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ మృతి.

**మహేశ్వరం పిబ్రవరి 16 వార్త వేదిక సూర్య**

కందుకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నేదునూరు గ్రామానికి చెందిన నల్లి శ్రీనివాస్, వయసు 37 సంవత్సరాలు, మహేశ్వరం ఆర్టీసీ బస్ డిపోలో డ్రైవర్ గా పని చేస్తున్నాడు, రోజులాగే జాబ్ ముగించుకుని తన సొంత గ్రామానికి వేకిల్ టూవీలర్ పల్సర్ బైక్ ( టీఎస్ 07-జీఊ-1471) నెంబర్ గల వాహనంపై 10 గంటల 40 నిమిషాల సమయంలో తన సొంత గ్రామమైన నేదునూరు కి బయలుదేరాడు, పులిమామిడి, బాచుపల్లి గ్రామాల మధ్య మయూరి ఫార్మ హౌస్ సమీపంలో ఎడమవైపు మూల మలుపు వద్ద, వాహనం అదుపుతప్పి చెట్టు ఢీకొని తలకు, కాళ్లకు త్రివమైన గాయాలు కావడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందాడు, ఈ విషయం ప్రయాణికుల ద్వారా మృతుడు కుటుంబ సభ్యులకు తెలియగా మృతుడు కుటుంబ సభ్యులు కందుకూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాది చేయగా , పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా ఆయన మృతి చెందినట్లు నిర్ధారించారు, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ



సభ్యులకు అప్పగించారు, మృతుడు శ్రీనివాస్ భార్య నల్లి అశ్విని తెలిపిన వివరాల ప్రకారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ సీతారాం ఎస్సై పరమేష్ తెలిపారు, అలాగే వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి , మూలమలుపుల వద్ద నెమ్మదిగా వెళ్లాలని ప్రయాణికులకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఎస్సై పరమేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


# చుట్టు 16 లింగాలు. కోనేరు మధ్యలో కొలువుదీరిన మహేశ్వరుడు

## కోనేరు లో కొలువుదీరిన శ్రీ శివగంగ రాజరాజేశ్వరి దేవి దేవాలయం

**మహేశ్వరం ఫిబ్రవరి 16 వార్త వేదిక సూర్య**

మహేశ్వరం మండల కేంద్రంలో పరమేశ్వరుడు నామస్మరణతో భక్తుల కితకిటిలాడిన దేవాలయం మహాశివరాత్రి సందర్భంగా రంగారెడ్డి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మహేశ్వరం మండల కేంద్రంలోని రాజరాజేశ్వర ఆలయం అత్యంత శోభాయమానంగా ముస్తాబై. భక్తుల కోసం ప్రత్యేక అలంకరణలు, విద్యుత్ దీపాలు, వసతులు కల్పించారు. శివాలయాలు మామిడి తోరణాలు, రంగురంగుల విద్యుద్దీపాలతో మెరిసిపోతూ , మహా శివరాత్రి ఆదివారం రోజు భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి దర్శనం చేసుకుంటున్నారు, ఆలయాన్ని రంగురంగుల విద్యుద్దీపాలు, పుష్పాలతో అలంకరించారు,శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తెల్లవారుజాము నుంచే అభిషేకాలు, విశేష పూజలు నిర్వహిస్తా వేలాదిగా వచ్చే భక్తుల దర్శనం చేసుకున్నారు, వివిధ రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ రంగాలలో పనిచేస్తున్న ఉద్యోగులు, స్వామివారి దర్శనానికి విచ్చేసి ప్రత్యేక పూజలు చేయించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి శివరాత్రికి శివ గంగ ఆలయంలో పూజలు చేస్తే మాకు సంవత్సరం మొత్తం ఆ శివయ్య చల్లగా చూస్తాడని మాకు ఆ నమ్మకం స్వామి శ్రీవారి ఆశీస్సులు మాకు ఉంటాయని తెలి






యజేశారు, శివాలయం ఆవరణంలో భక్తుల కోసం క్యూలైన్లు, నీటి వసతి, భద్రతా ఏర్పాట్లపై ఆలయ కమిటీ చైర్మన్ అల్లె కుమార్,భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు పూర్తి చేశారు. మహాశివాలయం ప్రత్యేకత : సహజంగా శివుని తలపై గంగ ఉంటుంది. గంగలోనే శివుడు ఉండటం ఇక్కడ ఆలయ ప్రత్యేకత. ఆలయ కింది భాగంలోనే రాజేశ్వరి దేవి విగ్రహం ప్రతిష్టించారు. ఒకే చోట 16 రూపంలో కొలువుదీరిన శివుడు ఈ దర్శనం అంత సామాన్యం కాదు. అది ఈ దేవాలయంలో కనిపించి అరుదైన దృశ్యం. కాకతీయుల అద్భుత నిర్మాణాలను దర్శనం రాజరాజేశ్వరి దేవాలయం. రాజరాజేశ్వరి ,నాగదేవత, గంగాదేవి, విఘ్నేశ్వరుడు, మొత్తం కుటుంబం కైలాసం లాంటిది ఈ ప్రదేశం. పురాణ ప్రకారం ఆలయం విశిష్టత, కోనేరు మధ్యలో వెలుగుతున్న శివాలయం శివగంగ రాజరాజేశ్వరి స్వామిగా పుణ్యక్షేత్రం మహేశ్వరంలో 16 దేవాలయాలలో నీటి మధ్యలో పై అంతస్తులో శివాలయం, కింద అంతస్తులో రాజేశ్వరి దేవి ఆలయం ఉన్నాయి . పురాణాల ప్రకారం మహంకాళి మహేశ్వరం అనే పేరు ఉన్నది . రాజరాజేశ్వరుడు రాజేశ్వరితో కలిసి ఉద్భవించినట్లు ఇక్కడ భక్తుల విశ్వాసం. పురాణాల ప్రకారం గోల్కొండ నవాబు తనిషా కాలంలో అక్కన్న , మాదన్నలు 1673- 1680 మధ్యలో ఆలయాన్ని పునరుద్ధరించారనీ చరిత్ర తెలుపుతుంది. కాకతీయుల కాలంలో నిర్మించిన పుణ్యక్షేత్రం. ప్రపంచంలో మరెక్కడ ఇలాంటిది నిర్మాణం లేదు. కాకతీయుల నైపుణ్యానికి ఇది చిహ్నంగా కనిపిస్తుంది.అక్కన్న ,మాదన్న కాలంలో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి, ఈ బ్రహ్మోత్సవాలు మూడు రోజులపాటుకొనసాగుతాయని, భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకుంటారని, చైర్మన్ అల్లె కుమారు, కార్యనిర్వాణా అధికారి మురళి కృష్ణ తెలిపారు,

# రాష్ట్ర స్థాయి పోటీలకు అక్షర స్కూల్ విద్యార్థి ఎంపిక

**దంతాలపల్లి, ఫిబ్రవరి 16(వార్త వేదిక సూర్య)**

మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం లోని స్థానిక అక్షర హై స్కూల్ లో సి.ఎం. కప్పు విలువిద్య పోటీలు జరిగినవి.ఈ పోటిలో పలు మండల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటిలో అక్షర స్కూల్ విద్యార్థి రికర్వ్ బో విభాగం లో బి. ప్రజ్వల్ (1వ స్థానం) రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భముగా అక్షర హై స్కూల్ కర్స్పొండెంట్ మరియు ప్రిన్సిపాల్ సిం గారపు యాకయ్య గెలుపోం దీన విద్యార్థి ప్రజ్వల్ ను అభినందిచారు .చదువు లో కాకుండా క్రిడాలో రాణించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమములో వైస్ ప్రిన్సిపాల్ తిరునగరి శ్రీధర్, కో-ఆర్డినేటర్ సింగారపు భవాని, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# చందేపల్లిలో అంగరంగ వైభవంగా శ్రీ భవానీ సిద్ధేశ్వర స్వామి దివ్య కళ్యాణ మహోత్సవం

**యాదాద్రి భువనగిరి /వార్త వేధిక సూర్య :-**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం లోని చందేపల్లి గ్రామంలో శ్రీ సిద్ధేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ సిద్ధేశ్వర స్వామి 20వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు రెండవ రోజు ఘనంగా జరిగాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం ఉపవాస దీక్షకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ధ్వజారోహణం మరియు సిద్ధేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేక పూజలు, బిల్వార్చనము మంత్రపుష్పము మంగళహారతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. రాత్రి 9:45 గంటలకు శ్రవణా నక్షత్రయుక్త మేష లగ్న పుష్కరాంశ సుముహూర్తమున శ్రీ భవానీ సిద్దేశ్వర స్వామి దివ్య కళ్యాణ మహోత్సవ కార్యక్రమం ఆలయ ధర్మకర్తలు సుదగాని భారతమ్మ జయరాములు గౌడ్, సుదగాని మంజుల మల్లేష్ గౌడ్ కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం రథోత్సవం గ్రామ ప్రజలు యువకులు మహిళలు చిన్నారులు వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ధర్మకర్తలను సర్పంచ్,



ఉప సర్పంచ్, గ్రామ పెద్దలు యువకులు ఘనంగా సన్మానించారు. సర్పంచ్ ఉప సర్పంచ్ లను ఆలయ ధర్మకర్తలు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిద్ధాంత కళాప్రపూర్ణ బ్రహ్మశ్రీ దైవజ్ఞ సత్యనారాయణ శాస్త్రి సిద్ధాంతి, పండిత్ ఆకుల కోటేశ్వర్ వీరశైవ ఆలయ ప్రధాన అర్చకులు, సర్పంచ్ బోట్ల నగేష్, ఉప సర్పంచ్ ఏనుగు అంజిరెడ్డి, వార్డు సభ్యులు గంగరాజు నాగరాజు, దుధిపాల జ్యోతి, బోట్ల సంజీవ, కందారపు మంజుల, గ్రామ ప్రజలు యువకులు మహిళలు చిన్నారులు భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు.

# చిలుకూరు మున్సిపాలిటీని మండలంలో ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- మొయినాబాద్ మున్సిపాలిటీ చిలుకూరు గ్రామ 1వ వార్డు ప్రజల సమస్యల పరిష్కారమే నా లక్ష్యం.
- మున్సిపల్ కౌన్సిలర్ సదువు శ్రీలత రాంచందర్ ముదిరాజ్.

**మొయినాబాద్ మున్సిపాలిటీ : ఫిబ్రవరి 16 (వార్తా వేదిక సూర్య)**

చిలుకూరు మున్సిపాలిటీని జిల్లాలోనే ఆదర్శంగా.తీర్చిదిద్దడమే లక్ష్యమని నూతన మున్సిపల్ కౌన్సిలర్ సదువు శ్రీలత రాంచందర్ ముదిరాజ్ అన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం గ్రామ ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ తన కౌన్సిలర్ గా నియమాకానికి సహకరించిన 1వ వార్డు ఓటర్లు, నాయకులు, ప్రజలకు తాను ఎల్లవేళలా రుణపడి ఉంటానని.. మీ అందరికి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామని భరోసా ఇచ్చారు. నిరుపేద,ఓ సామాన్య కుటుంబం నుండి వచ్చిన తాను నిరంతరం ప్రజల శ్రేయస్సు లక్ష్యంగా పని చేస్తామని ఆమె అన్నారు. చిలుకూరు గ్రామ అభివృద్ధిలో రాజకీయాలకు అతీతంగా తమకు సహకరించాలని కోరారు. నూతన పాలకవర్గం సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు. తమ పై నమ్మకం తో కౌన్సిలర్ గా పదవిని అప్పగించిన బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం, రాష్ట్ర, జిల్లా, మండల,మున్సిపల్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# మొయినాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ చైర్మన్ ఇండిపెండెంట్ వైస్ చైర్మన్

**మొయినాబాద్ మున్సిపాలిటీ ఫిబ్రవరి 16 (వార్తా వేదిక సూర్య)**

జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మొయినాబాద్ మున్సిపాలిటీ లో 26 వార్డు సభ్యులు ఉండగా ఏ పార్టీకి సరైన మెజార్టీ రాకపోయినప్పటికిని కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పీఠాన్ని దక్కించుకుంది ఇండిపెండెంట్ అభ్యర్థి గరుగురాజు ముదిరాజ్ తన అనుయాల మధ్య వైస్ చైర్మన్ పదవిని దక్కించుకున్నారు. సోమవారము మొయినాబాద్ మున్సిపల్ అజీజ్ నగర్ కార్యాలయంలో జరిగిన చైర్మన్ వైస్ చైర్మన్ పదవుల ఎన్నిక అట్టాసంగా ముగిసింది క్యాంపుల్లో ఉన్న అభ్యర్థులు మున్సిపల్ కార్యాలయానికి ఉదయం 10:30 గంటలకే చేరుకున్నారు అక్కడ పోలీసులు భారీగా బందోబస్తు నిర్వహించి అభ్యర్థులను కార్యాలయంలోకి పంపించడం జరగడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చేసుకోలేదు ఈ సందర్భంగా మొయినాబాద్ మున్సిపల్ అధికారి శ్రీనివాస్ రెడ్డి. కమిషనర్ జాకీర్ అహ్మద్.. అధికారులు 26 మంది సభ్యులతో కలిసి ప్రమాణస్వీకారం



నిర్వహించారు అనంతరం చైర్మన్ వైస్ చైర్మన్ పదవులకు ఎన్నిక నిర్వహించగా 26 వార్డు సభ్యులలో 10 వార్డు సభ్యులు కాంగ్రెస్వి కాగా 7 బి ఆర్ ఎస్ పార్టీ వి మిగతా నాలుగు బిజెపి ఐదు ఇండిపెండెంట్ కు లభించాయి దీంతో చైర్మన్ ఎన్నికల్లో 18 మంది చైర్మన్ పదవికి సంతోషంగా చేతులేపడంతో సోనియా దర్శన్ కాంగ్రెస్ పార్టీ తరపున చైర్మన్ పీఠాన్ని దక్కించుకున్నారు అదేవిధంగా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా గరుగు రాజు ముదిరాజ్ 18 మంది అతనికి మద్దతు తెలపడంతో వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు దీంతో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలు సజావుగా జాగాయి దీంతో అధికారులు పోలీసులు విచ్చేసిన వార్డు సభ్యులకు ప్రజలకు సహకరిస్తూ ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్త పడ్డారు.

# అంగరంగ వైభవంగా శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి కళ్యాణం



**చౌటుప్పల్ ఫిబ్రవరి 16 వార్తా వేదిక సూర్య:**

మహా శివరాత్రి సందర్భంగా శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవాలయంలో గల శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు ఆదివారం రాత్రి చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ పార్కులో నిర్వహించిన కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. .భక్తులు భక్తి పారవశ్యముతో నయనానంద కరంగా తిలకించి పులకించి కల్యాణ ప్రాంగణం ఓం నమః శివాయ ఉచ్చారంతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వ్యాహకులు వుప్పలకృష్ణ,కుసుమ దంపతులు నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి,చంద్రశేఖర్,మాజీ కార్యవర్గ సభ్యులు,పుర ప్రముఖులు పాల్గొన్నారు.



# గొప్ప దైవజనులు బిషప్ సి. హెచ్. జయరాజు ఇక సెలవు

**నల్లగొండ , ఫిబ్రవరి 16 (వార్తా వేదిక సూర్య )**

నార్కట్ పల్లి మండల కేంద్రంలో సి. ఎఫ్. జి. చర్చ్ వ్యవస్థాపకులు గొప్ప దైవజనులు సీనియర్ పాస్టర్ బిషప్ సి. హెచ్. జయరాజు ( 62) గత కొంతకాలంగా ఆనారోగ్యం తో బసవతారక హాస్పిటల్ హైదరాబాద్ లో చికిత్స పొందుతూ నిన్న మధ్యాహ్నం మృతి చెందిన విషయం ఉమ్మడి నల్గొండ జిల్లాను కలిసివేసిందని వారి పార్థివ దేహానికి పూల మాల వేసి వారి కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్, చార్లెట్ చారిటబుల్ ఫౌండేషన్ సూర్యాపేట వ్యవస్థాపకులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వారికి భార్య రెచల్ ఇద్దరు కుమార్తెలు వున్నారని వేల మంది ఆత్మీయ బిడ్డలను సంపాదించారాని అన్నారు.ఈ కార్యక్రమం లో ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ పాస్టర్ చింత మనిషే, నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ క్రైస్తవ నాయకులు పోకల అశోక్, సీనియర్ నాయకులు మర్రి రాజు, నకిరేకల్ నియోజకవర్గ పెలోషిప్ పాస్టర్స్ అధ్యక్షులు రెవ. వేముల హనోక్, బిషప్ వై. సమర్పణ కుమార్ జాన్సీ రాణి ,తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు బాకీ పరంజ్యోతి,చింత సుధాకర్,పాస్టర్ రావుల అబ్రామ్, పాస్టర్ ఏసురత్నం,పాస్టర్ జిల్లా సంసన్ పాస్టర్ జీవప్రకాష్ బల్లెం, పాస్టర్ నామ మోజెష్, కత్తుల యెహోవా దాసు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**దేవరకొండ ఫిబ్రవరి 16, ( వార్త వేదిక సూర్య ):-**

మహిళలు వ్యాపారాలు చేపట్టి ఆర్థికంగా ఎదగాలని కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు. సోమవారం కొండమల్లేపల్లి పట్టణంలో మహిళా సంఘాల కార్యాలయా నిర్మాణ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తుందని అన్ని వ్యాపారాల్లోనూ మహిళలు రాణించాలని, ఆర్థికంగా ఎదగాలని, వడ్డీ లేని రుణాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వర్ణలత, పంచాయతీ సెక్రెటరీ డాక్ నాయక్, మహిళా సంఘాల మండల అధ్యక్షురాలు భూతరాజు ప్రేమలత,మహిళా సంఘాల బిఓఎంలు శారద, లింగమ్మ, ఉప సర్పంచ్ కొడిదల పద్మ వెంకటయ్య, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు


# చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ గా మొగుదాల పావని రమేష్ గౌడ్

- వైస్ చైర్మన్ గా గోశిక వినయ్ కుమార్.
- ప్రమాణస్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు.

**ఎదురు తిరిగిన 13వ వార్డు సభ్యురాలు వాణివిప్లవ్**

**చౌటుప్పల్, ఫిబ్రవరి 16 (వార్తా వేదిక సూర్య)**





యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ మున్సిపల్ పాలకవర్గం పదవి ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం ప్రశాంతంగా ముగిసింది. మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో ప్రెసైడింగ్ అధికారి, చౌటుప్పల్ ఆర్డీవో వెలమ శేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రామిరెడ్డి లు ముందుగా హాజరైన 13 సభ్యులచేత ప్రమాణం చేయించారు. మొత్తం 20 మంది కౌన్సిలర్ లకు గాను కాంగ్రెస్ కు చెందిన 12 మంది, సిపిఎం కు చెందిన ఒక్కరు సభ్యులుగా ప్రమాణం చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన బత్తుల వాణి విప్లవ్, బీఆర్ఎస్ కు చెందిన ముగ్గురు, బీజేపీ కి చెందిన ముగ్గురు హాజరు కాలేదు. చైర్మన్ ఎన్నికకు కావాల్సిన మెజారిటీ కాంగ్రెస్ పార్టీ కి ఉండటంతో చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. మున్సిపల్ చైర్మన్ గా మొగుదాల పావని రమేష్ గౌడ్ (9వ వార్డు), వైస్ చైర్మన్ గా గోశిక వినయ్ కుమార్ (11వ వార్డు) చే ఆర్డీఓ శేఖర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. అదే విదంగా కౌన్సిలర్లుగా కాంగ్రెస్ పార్టీకి కొసనం రాకేష్ రెడ్డి, కాసర్ల మంజుల, ఉడుగు జ్యోతి, చింతల ఉమామహేశ్వరి, దేప రమ్య, పిల్లలమర్రి మధుసూదన్,

పాక చిరంజీవి, బద్రి గాలయ్య, పల్లె లావణ్య, మహమ్మద్ హన్ను, బత్తుల జయమ్మ సీపీఐ(ఎం) చేత ప్రెసిడింగ్ అధికారి శేఖర్ రెడ్డి రాజ్యాంగ బద్ధంగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్ వో డి అంజయ్య, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చౌటుప్పల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన 13 మందిలో 13వ వార్డులో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కౌన్సిలర్ గా పోటీచేసి విజయం సాదించిన బత్తుల వాణి విప్లవ్ మునుగోడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి కారులో చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయం ముందుకు రాగానే తనకు చైర్మన్ గా అవకాశం ఇస్తేనే వస్తానని చెప్పి ఎమ్మెల్యే మాట వినకుండానే కారులో నుండి దిగి బయటకు వెళ్లిపోయారు. దీంతో మిగిలిన 12మంది కౌన్సిలర్ లతో మున్సిపల్ కార్యాలయం లోకి వెళ్లి కోరం ఉండటంతో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ను పూర్తి చేశారు. కాగా బయటకు వెళ్లిన కౌన్సిలర్ వాణి విప్లవ్ తమ అనుచరులతో కలిసి నిరసన తెలిపారు.

# మున్సిపల్ చైర్మన్ / వైస్ చైర్మన్ ఎన్నికల బందోబస్త్ ప్రక్రియను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ

**నల్లగొండ జిల్లాలో ప్రశాంతం వాతావరణంలో ముగిసిన మున్సిపల్ చైర్మన్/వైస్ చైర్మన్ ల ఎన్నికల ప్రక్రియ**

**నల్లగొండ , ఫిబ్రవరి 16 (వార్తా వేదిక సూర్య )**



నల్లగొండ జిల్లాలో మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు ఆరు మున్సిపాలిటీలలో నిర్వహించిన మేయర్/డిప్యూటీ మేయర్,చైర్మన్/వైస్ చైర్మన్ ల ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. ఈ ఎన్నికల సందర్భంగా ప్రజాస్వామ్య రాజ్యాంగబద్ధ ప్రక్రియను కాపాడేందుకు పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రతి దశలోనూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల కార్యాలయాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్త్ ఏర్పాటు చేసి,అభ్యర్థులు ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగిం చుకునేలా భద్రతా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. చట్టవిరుద్ధంగా గుంపులు గుమికూడడం, నినాదాలు చేయడం, ఉద్రిక్తతలకు దారితీసే చర్యలను పూర్తిగా నిషేధించి శాంతి భద్రతలను కాపాడినట్లు వివరించారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం కూడా పరిస్థితులను సమీక్షిస్తూ ఎటువంటి శాంతి భంగం కలగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేసే ఈ ఎన్నికల ప్రక్రియలో సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం, ప్రజలకు జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, అభిమానాన్ని వమ్ము కానివ్వకుండా, మరింత బాధ్యతతో, మరింత కట్టుబాటుతో పనిచేస్తాం. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ ఫిబ్రవరి 16 ( వార్త వేదిక సూర్య ):-**

దేవరకొండ మున్సిపల్ కార్యాలయంలో ఆర్డీవో రమణా రెడ్డి గారి అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు మరియు కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రకమంలో పాల్గొని,మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు కి, వైస్ చైర్మన్ జూవేరియా తబస్సుమ్ గారికి, కౌన్సిలర్ లకు పుష్పగుచ్చం అందజేసి,హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా దేవరకొండ మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ జూవేరియా తబస్సుమ్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు ప్రజాస్వామ్య ప్రక్రియను గౌరవిస్తూ, మున్సిపాలిటీ అభివృద్ధికి బలమైన నాయకత్వం ఏర్పడాలని ఆకాంక్షించారు. నూతన ప్రజాప్రతినిధుల సమిష్టి కృషితో దేవరకొండ పట్టణ అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణ రెడ్డి గారు, నూతన పాలక వర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# శ్రీ శ్రీ అర్ద నరేశ్వర స్వామిని దర్శించుకున్న బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్

**దేవరకొండ ఫిబ్రవరి 16, ( వార్తా వేదిక సూర్య ):-**



సోమవారం రోజు కొండ మల్లేపల్లి పట్టణం కేంద్రంలో పాత ఊరిలో కొలువైన శ్రీ శ్రీ అర్ధ నరేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించిన బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ అనంతరం మహా అన్నధాన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సత్యం. పాండు జవహర్ లాల్. కుమార్. శ్రీను రజినీ కాంత్ కొర్ర కొటేష్ తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ విగ్రహానికి, తెలంగాణ తల్లి పూల మాల వేసిన దేవరకొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు

**దేవరకొండ ఫిబ్రవరి 16,( వార్తా వేదిక సూర్య ):-**



దేవరకొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం ముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, తెలంగాణ తల్లికి పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కౌన్సిలర్లు విరమోని అంజి గౌడ్, కేతావత్ రుప్లా నాయక్, పొట్ట మురళి,పొట్ట మధు, ముత్యాల చంద్రకళ, పులిజాల భవాని జాని అనంతరం ప్రమాణ స్వీకారం చేశారు

# అభిషేక్ శర్మకు టీ20లో వరుస డకౌట్లు.. ఆందోళనలో అభిమానులు

భారత జట్టులో ఓపెనర్‌గా భారీ ఆశలు పెట్టుకున్న యువ ఆటగాడు అభిషేక్ శర్మ ప్రస్తుతం టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో నిరాశపరిచే ప్రదర్శన కొనసాగిస్తున్నాడు. టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా అమెరికా, పాకిస్థాన్ జట్లపై ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ సున్నాకే వెనుదిరగడం అభిమానుల్లో ఆందోళన కలిగిస్తోంది. కీలక సమయంలో టాప్ ఆర్డర్‌లో నిలకడగా రాణించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ వరుస వైఫల్యాలు జట్టుపై ఒత్తిడిని పెంచుతున్నాయి. గత ఆరు టీ20 అంతర్జాతీయ ఇన్నింగ్స్‌లలో అభిషేక్ నాలుగు సార్లు డకౌట్ కావడం చర్చనీయాంశమైంది. అతని తాజా స్కోర్లు 0, 68 నాటౌట్, 0, 30, 0, 0గా ఉన్నాయి. ఈ విధమైన అస్థిర ప్రదర్శన పవర్‌ప్లేలో భారత బ్యాటింగ్‌పై ప్రభావం చూపుతున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రతిభ ఉన్నప్పటికీ పెద్ద వేదికలపై నిలకడ లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో భారత ఓపెనర్లలో అత్యధిక డకౌట్ల జాబితాలో రోహిత్ శర్మ పది సార్లతో మొదటి స్థానంలో ఉన్నాడు. అతని తర్వాత అభిషేక్ శర్మ, కేఎల్ రాహుల్ ఐదు సార్లతో రెండో స్థానంలో ఉన్నారు. ఈ గణాంకం అభిషేక్‌కు అవాంఛనీయ రికార్డుగా మారింది. అయితే అభిషేక్ శర్మలో దూకుడైన ఆటతీరు, వేగవంతమైన పరుగులు సాధించే సామర్థ్యం ఉందని క్రికెట్ నిపుణులు చెబుతున్నారు. గతంలో అతను ఆడిన విధ్వంసకర ఇన్నింగ్స్‌లను గుర్తుచేస్తూ, ప్రస్తుత ఫారమ్‌ను అధిగమించి మళ్లీ బలంగా తిరిగి వస్తాడని జట్టు యాజమాన్యం, అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. టీ20 ప్రపంచకప్‌లో ఇంకా మ్యాచ్‌లు మిగిలి ఉండటం అతనికి తిరిగి ఫారమ్ అందుకునే అవకాశంగా మారనుంది.




## యువరాజ్ సింగ్ రికార్డును బద్దలు కొట్టిన ఇషాన్ కిషన్

టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా పాకిస్థాన్‌తో జరిగిన హై వోల్టేజ్ మ్యాచ్‌లో భారత జట్టు ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో యువ ఓపెనర్ ఇషాన్ కిషన్ మెరుపు ఇన్నింగ్స్‌తో జట్టు విజయానికి కీలకంగా మారాడు. అతని దూకుడు బ్యాటింగ్‌తో టీమిండియా 61 పరుగుల భారీ తేడాతో పాకిస్థాన్‌ను ఓడించింది. ఈ విజయంతో గ్రూప్‌ఏలో వరుసగా మూడో విజయాన్ని నమోదు చేసి సూపర్8 దశకు అర్హత సాధించింది. మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ పాకిస్థాన్ బౌలర్లపై పూర్తి ఆధిపత్యం చాటాడు. కేవలం 40 బంతుల్లోనే 10 ఫోర్లు, 3 సిక్సర్లతో 77 పరుగులు చేసి అభిమానులను అలరించాడు. ముఖ్యంగా పవర్‌ప్లేలోనే దూకుడుగా ఆడుతూ జట్టుకు బలమైన ఆరంభాన్ని అందించాడు. ఈ క్రమంలో ఇషాన్ కిషన్ 27 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేసి భారత మాజీ ఆటగాడు యువరాజ్ సింగ్ పేరిట ఉన్న వేగవంతమైన అర్ధ సెంచరీ రికార్డును బద్దలు కొట్టాడు. అతని ఇన్నింగ్స్ మ్యాచ్ మలుపు తిప్పడంలో కీలక పాత్ర పోషించగా, అభిమానుల నుంచి ప్రశంసలు అందుకున్నాడు. ఇషాన్ కిషన్ ప్రదర్శనతో భారత బ్యాటింగ్ దళం బలంగా కనిపిస్తుండగా, టోర్నమెంట్‌లో ముందున్న మ్యాచ్‌లకు జట్టులో మరింత ఆత్మవిశ్వాసం పెరిగినట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.





## క్యూట్ ఫొటోలతో ఆకట్టుకుంటున్న కృతి శెట్టి



ఉప్పెన సినిమాతో ఒక్కసారిగా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన అందాల నటి కృతి శెట్టి మరోసారి తన ఫొటోలతో సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశమైంది. తాజాగా ఆమె పంచుకున్న క్యూట్ ఫొటోలు అభిమానులను ఆకట్టుకుంటూ విస్తృతంగా పంచుకుంటున్నారు. తొలి సినిమాతోనే భారీ విజయాన్ని అందుకున్న కృతి శెట్టి, తన అందం మరియు నటనతో యువ ప్రేక్షకులలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ఆ తర్వాత వచ్చిన శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు చిత్రాలతో వరుస విజయాలు అందుకుని టాలీవుడ్‌లో అదృష్టవంతురాలిగా పేరు తెచ్చుకుంది. అయితే తరువాత వచ్చిన సినిమాలు ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోవడంతో తెలుగులో అవకాశాలు కొంత తగ్గాయి. ప్రస్తుతం ఇతర భాషల చిత్రాలపై ఆమె దృష్టి సారించినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి.చిన్ననాటి నుంచే ప్రకటనల్లో నటించిన కృతి శెట్టి, బాలనటిగా సినీ రంగంలోకి అడుగుపెట్టి తరువాత హీరోయిన్‌గా ఎదిగింది. సామాజిక మాధ్యమాల్లో తరచూ ఫొటోలు పంచుకుంటూ అభిమానులతో చేరువగా ఉంటోంది. ఇటీవలి ఫొటోల్లో ఆమె క్యూట్ లుక్, స్టైలిష్ హావభావాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవడంతో అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రస్తుతం కొత్త అవకాశాల కోసం ఎదురుచూస్తున్న ఈ నటి, తన ఫొటోలతో మరోసారి అభిమానుల దృష్టిని ఆకర్షిస్తూ వార్తల్లో నిలిచింది.

## విజయ్ దేవరకొండ రష్మిక మందన్న పెళ్లి వార్తలపై స్పష్టత

### - నెట్టింట వైరల్ అవుతున్న వెడ్డింగ్ కార్డ్



టాలీవుడ్‌లో గత కొంతకాలంగా చర్చనీయాంశంగా మారిన హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మిక మందన్న పెళ్లి వార్తలు మరోసారి జోరందుకున్నాయి. ఇప్పటివరకు తాము మంచి స్నేహితులమే అని చెప్పుకొచ్చిన ఈ జంట నిజంగానే వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నారనే ప్రచారం సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా చక్కర్లు కొడుతోంది.సినీ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం ఫిబ్రవరి చివరి వారంలో రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ నగరంలో సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో సాధారణంగా వివాహ వేడుక నిర్వహించాలనే ఆలోచన ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఫిబ్రవరి 26ను ముహూర్తంగా నిర్ణయించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ వేడుకను గోప్యంగా నిర్వహించాలన్న ప్రయత్నాలు ఉన్నప్పటికీ వివరాలు బయటకు వస్తుండటంతో చర్చ మరింత పెరిగింది. వివాహం సాధారణంగా జరిగినప్పటికీ, అనంతరం హైదరాబాద్‌లో ప్రముఖుల కోసం ప్రత్యేక విందు కార్యక్రమం నిర్వహించే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యే అవకాశముందని ప్రచారం సాగుతోంది. ఇటీవల




సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న వివాహ ఆహ్వాన పత్రం ఈ వార్తలకు మరింత ఊతమిచ్చింది. ఆ ఆహ్వాన పత్రం ప్రకారం ఫిబ్రవరి 26న వివాహం జరుగుతుందని ప్రచారం జరుగుతున్నప్పటికీ, దీనిపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. అధికారికంగా స్పందన వచ్చే వరకు ఈ వార్తలపై స్పష్టత రావాల్సి ఉంది. ప్రస్తుతం ఈ అంశం సినీ వర్గాలతో పాటు అభిమానుల్లో కూడా పెద్ద చర్చకు దారితీస్తోంది.

## వాలెంటైన్స్ వీకెండ్‌లో 'కపుల్ ఫ్రెండ్లీ' జోరు

వాలెంటైన్స్ వీకెండ్ సందర్భంగా విడుదలైన చిత్రాల్లో ప్రేమకథా చిత్రం 'కపుల్ ఫ్రెండ్లీ' ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. అదే సమయంలో విడుదలైన ఇతర చిత్రాలు మిశ్రమ స్పందన పొందినప్పటికీ, ఈ సినిమా యువతతో పాటు కుటుంబ ప్రేక్షకులను ఆకర్షిస్తూ మంచి వసూళ్లను సాధిస్తోంది. ఈ చిత్రంలో యువ హీరో సంతోష్ శోభన్, నటి మానస వారణాసి జంటగా నటించారు. భావోద్వేగాలకు ప్రాధాన్యం ఉన్న ప్రేమకథగా తెరకెక్కిన ఈ సినిమా యువతకు దగ్గర కావడంతో సామాజిక మాధ్యమాల్లో కూడా మంచి స్పందన లభిస్తోంది. తాజాగా నిర్వహించిన విజయోత్సవ కార్యక్రమంలో నిర్మాత ధీరజ్ మొగిలినేని ఆసక్తికర ప్రకటన చేశారు. 'కపుల్ ఫ్రెండ్లీ'లో కనిపించిన అదే జోడీతో మరో ప్రేమకథా చిత్రాన్ని రూపొందించనున్నట్లు వెల్లడించారు. ఈ కొత్త సినిమాను వచ్చే ఏడాది వాలెంటైన్స్ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని యోచిస్తున్నట్లు తెలిపారు. ఈ కొత్త చిత్రానికి దర్శకుడు ఎవరు అన్న విషయం ఇంకా వెల్లడించలేదు. అయితే అదే జంటను మరోసారి తెరపై చూడబోతున్నారనే వార్తతో ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ప్రస్తుతం 'కపుల్ ఫ్రెండ్లీ' విజయోత్సాహంలో ఉన్న చిత్రబృందం, అదే ఉత్సాహంతో కొత్త ప్రేమకథను ప్రారంభించేందుకు సిద్ధమవుతుండటం సినీ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY,** and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.NO 1-32 Markondeya Nagar, Choutuppal Muncipality, Yadadri Bhuvanagiri District, Telangana State 508252, Published at H.NO 1-32, Markondeya Nagar, Choutuppal Muncipality, Yadadri Bhuvanagiri District, Telangana State 508252., **EDITOR : POLOJU SRINIVASA CHARY. RNI NO : TGTEL/25/A0305,** Cell : 9985389183., **Email id : vaarthavedhikasurya.yadadri@gmail.com**